జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

సోమవారం | 17 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 3




## కుల సర్వేకు మరో అవకాశం

*నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 16 ( ప్రజాజ్యోతి )*



కుల సర్వేలో పాల్గొనని వారు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కుల సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకునేందుకు ఈనెల 28వ తేదీ వరకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ తమ గ్రామపంచాయతీ, ఎంపీ డీవో, కార్యాలయాల్లో, పట్టణ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన కేంద్రాలలో తమ వివరాలను సంబంధిత ఫారములలో నింపి అధికారులకు అందజేయవచ్చునన్నారు. సర్వే లో పాల్గొనని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సర్వేపై సందేహాలు ఉంటే ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబరు 63056 46600 ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## ఈ నెల 16 నుండి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



*రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):*

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గతంలో అర్హత కలిగి ఉండి దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 16 నుండి 28వ తేదీ వరకు మరొకసారి అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల నుండి 3 పద్ధతులలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మొదటి పద్ధతిలో టోల్ ఫ్రీ నం.040-21111111 నంబర్లో కుటుంబ పెద్ద ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ వివరాలను పరిశీలించి ప్రాథమిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ఒకవేళ వివరాలు లేనట్లయితే పైఅధికారులకు దరఖాస్తు

మిగతా 2 లో...




# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

### తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క

**ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడ్డిని గెలిపించాలి**

**ఎన్నికల ప్రచార సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి**

**నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్లకు విజ్ఞప్తి**

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి)*

కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణాభి వృద్ధి, స్త్రీశిశు సంక్షేమం ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. ఆది లాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన క రీంనగర్- మెదక్- ఆదిలాబా ద్- నిజామాబాద్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడ్డి ప్రచార సభ లో ఆమె పాల్గొని ప్రసంగిం చారు.పెద్ద సంఖ్యలో హాజరైన పట్టభద్రులు కాంగ్రెస్ శ్రేణులను ద్దేశించి ఆమె మాట్లాడుతూ దేవుడు వేరు రాజకీయం వేరన్నారు. బీజేపీ దేవుడి పై కుల మతాల మీద రాజకీయం చే స్తుందన్నారు. మోదీ బీసీ కాదన్న సీయం రేవంత్ వ్యాఖ్యలకు కొందరు బీజేపీ నాయకులు రా హుల్ గాంధీ కులమేంటని అ డుగుతున్నారన్నారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన మోతీలాల్ నెహ్రూ కుటుంబం నుండి వచ్చిన నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. కా బట్టి రాహుల్ గాంధీ కులం త్యాగమన్నారు. మంచితనం ఆయన మతమన్నారు. 11 సంవత్సరాలు అధికాకరంలో ఉండి ఏం చేసారో చెప్పాలని ప్రశ్నించారు. ఇక్కడ ఎంపీ గెలి చినా ఎమ్మెల్యే గెలిచినా ఆదిలాబాద్ కోసం ఏం తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణన గొప్ప చరిత్ర అన్నా రు. అలాంటి మంచి కార్యక్ర మానికి సహకరించకండ తప్పుబట్టడం సరికాదన్నారు. రుణమాఫీ జరిగిందని, రైతు భరోసా పడుతుందన్నారు.ఫ్రీ బస్ నడుస్తుందని, రూ500 లకే గ్యాస్ ఇస్తున్నామని,ఇన్ని మం చి పనులు చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. మీరు అక్షిం తలు తేవడం

మిగతా 2 లో...



## మెప్మాలో.... మెక్కుడేనా..? 7

7

# స్త్రీ నిధి బకాయిల్లో... అక్రమాలు

2 లో..

### సోషల్ ఆడిట్ లో సిబ్బంది హస్తం...... ?

### ఉన్నతాధికారుల మౌన వ్రతం.. !

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని సన్మా నించిన బోరంచు



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి )**

ఉమ్మడి ఆదిలాబాద్ – కరీంన గర్ –నిజామాబాద్ – మెదక్ ప ట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిఆల్ఫోర్స్" విద్యా సంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి ఆదివారం ఆది లాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చి న సందర్భంగా ఆయన ని కలిసి తెలంగాణ కిసాన్ కాంగ్రె స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బో రంచు శ్రీకాంత్ రెడ్డి శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పట్టభద్రుల ఆ త్మీయ సమ్మేళన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి సీతక్క , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విట్టల్, మాజీ కేంద్ర మం త్రి వేణుగోపాల చారి, కరీంన గర్ గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేష్, అదిలాబాద్ పార్లమెం ట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క నియోజకవర్గ ఇంచార్జీలు, పా ర్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు.

## ఘనంగా గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర ముగింపు వేడుకలు

### జాతరలో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి





**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కల గుట్ట గ్రామ శివారు అటవీ ప్రాంతంలో మూడు రోజులుగా జరుగుతున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర ఆదివారం తో ముగిసింది. జాతర చివరి రోజు కావడంతో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల నుంచి పెద్ద ఎత్తున భక్తులు, ఆదివాసులు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలి వచ్చారు.గుట్టపై వెలసిన మైసమ్మకు బోనాలు సమర్పించి జంతువులను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. జాతరలో టచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం, మెడికల్ క్యాంపు నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్సై జి రాజశేఖర్ నేతృత్వంలో పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ జాతరలో గిరిజనులు చేసిన సంప్రదాయ నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.జాతర చివరి రోజు సందర్భంగా అమ్మవారిని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుట్ట కింద మైసమ్మ జాతర దర్బార్ లో పాల్గొని వారు మాట్లాడుతూ గాంధారి ఖిల్లా అభివృద్ధి చెందాలంటే ఫారెస్ట్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.గాంధారిలో 44 లక్షలతో సోలార్ లైట్లు, త్రాగునీరు, రోడ్లు, మెట్లు వంటి వసతులు కల్పించామని చెప్పారు.ఆదివాసీ భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.చెన్నూరు నియోజక వర్గ ప్రజలకు 100 కోట్లతో స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామినీ నెరవేర్చేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. మందమర్రిలో ఎలక్షన్స్ కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని త్వరలోనే మంచి నిర్ణయం వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్,క్యాతనపల్లి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ జంగం కల, మాజీ వైస్ చైర్మన్ అర్రం విద్య సాగర్ రెడ్డి, రఘునాథరెడ్డి, పారెపల్లి తిరుపతి, ఆదివాసి రాష్ట్ర మాజీ అధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి...)



తప్పు చేసిందేమీ లేదన్నారు. నరేందర్ రెడ్డిని గెలిపిస్తే ఇంచార్జి మంత్రిగా తనకు బూస్టు నిస్తుందన్నారు. ప ట్టభద్రులంతా వూట్కూరి నరేం దర్ రెడ్డి కి తమ మొదటి ప్రా ధాన్యతా ఓటు వేయాలని కో రారు. ఆదిలాబాద్ అభివృద్ధి కోసం పాటు పడతాడని, రెం డవ సీరియల్ నంబర్ నరేందర్ రెడ్డి కే తొలి ప్రాధాన్యాతా ఓటు వేయాలని కోరారు. గీత గీసి రాత మార్చాలని పిలుపు ని చ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేను ఇప్ప టికే ఇక్కడికి ఒక సారి వచ్చి కొన్ని సామాజిక సేవలు చేసిన ట్టు వివరించారు. లైబ్రరీలో కాంపెటీటివ్ ఎగ్జామ్ కు ప్రిపేర య్యే అభ్యర్థులకు మధ్యాహ్న భోజనం అందించే విధంగా సీ యం తో మాట్లాడుతానని హా మీ ఇచ్చారు. ఇక్కడ ఒక యూ నివర్సిటి ఏర్పాటుకు కృషి చే స్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉ ద్యోగాలిచ్చింది, ఆపార్టీ పట్ల కృతజ్ఞత తో ఓటు వేస్తామని మాట ఇచ్చారని అన్నారు. త నను గెలిపిస్తే మీలో ఒకడిగా ఉంటానని తెలిపారు. ఈనెల 22 న జరిగే ఎన్నికలలో రెండ వ సీరియల్ నెంబర్ లో ఉన్న వూట్కూరి నరేందర్ రెడ్డి అనే పేరు ప్రక్కన తమ మొదటి ప్రధాన్యత సంఖ్యను వేయాలని కోరారు. ఎమ్మెల్సీగా తన ను గెలిపిస్తే పట్టభద్రుల సమ స్యలన్నీ తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ పది రోజులు చాలా ముఖ్యమని అంతా కలసి కాంగ్రెస్ పార్టీ ని గెలిపిం చా లని కోరారు. ఈ గెలుపు మన కు ఎంతో ముఖ్యమన్నారు. ప్ర తీ గ్రాడ్యుయేట్ ఇంటికి వెళ్లి కలిసి ఓటు అడగాలని తన టీ మ్ తో పాటు కాంగ్రెస్ శ్రేణుల కు పిలుపునిచ్చారు.సభకు అధ్యక్షత వహించిన ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అంతా కలిసి క ట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. పట్టభద్రుల సంక్షేమం కోసం పాటు పడే నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్ లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. వాట్సాప్ లు ఫోన్ లో కాకుండా శ్రేణులంతా ఆయా మండలాలోని గ్రామాల పట్ట భద్రుల ఇంటింటికి వెళ్లి నరేం దర్ రెడ్డికి ఓటు వేయాలని కో రాలని పిలుపునిచ్చారు. గ్రా డ్యుయేట్ ఎమ్మెల్సీ గా మనది సిట్టింగ్ స్థానమని,తిరిగి మళ్లీ గెలిపించుకోవాలని ఆయన సూచించారు. పట్టభద్రులంతా తప్పకుండా నరేందర్ రెడ్డి కే తమ మొదటి ప్రాధాన్యతా ఓ టు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్య క్రమంలో మా జీ కేంద్రమంత్రి సముద్రాల వే ణుగోపాల్ చారి, టీపీసీసీ జన రల్ సెక్రటరీ, కరీంనగర్ గ్రంథా లయ చైర్మన్ సత్తు మల్లేష్, జిల్లా కార్యనిర్వాహక అధ్య క్షులు భూపెల్లి శ్రీధర్, ఆత్రం సుగుణ, పార్లమెంట్ కో.ఆర్డినే టర్ నరేష్ జాదవ్, మాజీ ఎ మ్మెల్యే ఆత్రం సక్కు, నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమాండ్ అలీ, డీసీ సీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, డీ సీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధ న్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ సెల్ జిల్లా అధ్యక్షులు సెడ్మకి ఆనంద్ రావు, మాజీ జడ్పీ టీసీలు గోక గణేష్ రెడ్డి,రాందాస్ నాక్లే, పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్ట ణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధా న కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సి లర్లు బండారి సతీష్,కలాల శ్రీనివాస్, ఆవుల వెంకన్న, యె ల్మెల్వార్ రామ్ కుమార్, జాఫ ర్ అహ్మద్,కాంగ్రెస్ పార్టీ బేలా మండల అధ్యక్షులు ఫైజల్లా ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వామన్ వాంఖడే,సిపిఐ జిల్లా అధ్య క్షులు ముడుపు ప్ర భాకర్ రెడ్డి, మహిళా నాయకు రాలు శ్రీలేఖ ఆదివాసీ, నాయ కులు లోక ప్రవీణ్ రెడ్డి, మొహ మ్మద్ రఫీక్, సుధాకర్ గౌడ్, బండి దేవిదాస్ చారి,కొండూరి రవి, షేక్ మన్సూర్,సయ్యద్ షౌకత్ అలీ, అఫ్రోజ్ అహ్మద్, ఓసావర్ సురేష్, దినేష్ గౌడ్, మహాకాల్ అజయ్, రాజాలిం గన్న, ఓరగంటి అఖిల్, అయా న్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16 నుండి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి...)

పంపించడం జరుగుతుందని తెలిపారు. 2వ పద్ధతిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, 3వ పద్ధతిలో ఆన్లైన్లో https://seeepcsurvey .cgg.gov.in వెబ్సైట్ ద్వారా సర్వే ఫారాన్ని డౌన్లోడ్ చేసుకొని, పూరించి సమీపంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో సమర్పించవచ్చని తెలిపారు. సంబంధిత అధికారులు రోజువారిగా దరఖాస్తుల ప్రక్రియ పరిశీలించడం జరుగుతుందని, జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. మున్సిపాలిటీలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా ముగిసిన బాజీరావు బాబా సప్తా

### పాల్గొన్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి)**

జైనథ్ మండలం ఆకుర్ల గ్రామం లో బాజిరావు బాబా సప్తాహ ముగింపు వేడుకలను ఆదివా రం ఘనంగా జరి పారు. గత వారం రోజులుగా సప్తా హను పురస్కరించుకుని వివిధ ఆ ధ్యాత్మిక కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కాగా ముగింపు సందర్భంగా నిర్వ హించి న శోభయాత్రలో ఎమ్మె ల్యే పాయల్ శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆ యనకు గ్రామస్థులు సాదర స్వాగతం పలికారు. ఆధ్యా త్మిక శోభ ఉట్టిపడేలా గ్రామం లో వేడుకలను ఘనంగా జరప డం అభి నందనీయ మన్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి మం డల అధ్యక్షులు కర్ణాకర్ విజ య్, గంగాధర్, శివ, గ్రామస్తు లు తదితరులున్నారు.

# స్త్రీ నిధి బకాయిల్లో అక్రమాలు

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి )**

మైక్రోఫైనాన్స్ బారిన పడిన మ హిళలకు ఊరట కల్పించేందు కు ప్రభుత్వం మహిళా సంఘా లు కలిసి స్త్రీ నిధి పేరిట ఒక బ్యాంక్ ను నెలకొల్పడం జరి గింది. గత కొన్ని సవత్సరాలు గా సేవలందిస్తున్న బ్యాంక్ ఆదిలాబాద్ పట్టణం లో చతి కిల పడిపోతుంది.. ఇచ్చిన రుణాల తిరిగి చెల్లింపు ప్రక్రియ సక్రమంగా ఉంటే సంఘాలు, సమాఖ్యలు బలోపేతం అవు తున్నాయి అనడానికి నిదర్శనం.. ..మొదట్లో బాగుంది. ఆ తరువాత బకాయిలు పెరిగి పో తున్నాయంటే సిబ్బంది పని తీరులో అయినా లోపం ఉండొ చ్చు లేదా సిబ్బంది చేతివాటం ప్రదర్శించ వచ్చు లేదా అంటే మూడో కోణం లో కూడా చూ డొచ్చు. స్త్రీ నిధి సిబ్బంది ఏదై నా నిర్లక్ష్యం ప్రదర్శించారా అనే అనుమానాలకు తావిస్తోంది.. ఇంతకీ జిల్లాలో బకాయిలు రూ 3 కోట్ల వరకు పెరిగాయం టే విషయం ఎక్కడ వరకు వెళ్లింది అనేది తెలుసు కోవ చ్చు.. ఇదే శ్రీనిధి సంస్థ వారు నిర్వహించిన సామాజిక తనిఖీలో సిబ్బంది కొందరు వాడుకు న్నట్టు బయటపడిందని సమా చారం. తప్పుడు పనులకి ఎ ప్పుడు వెన్నంటి ఉండే సిబ్బం ది సామాజిక తనిఖీల్లో తప్పు చేసినట్లు తెలిసినా చర్యలు మాత్రం శూన్యం. ఉన్నతాధి కారులు ఇంత ఉదాసీనత వెన క ఆంతర్యం ఏమిటో అంతు చిక్కడం లేదు.. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని సంబంధిత సిబ్బంది పై చర్యలు తీసుకోవా లని కోరుతున్నారు.

### డి.ఎం.సీ. మైండ్ గేమ్ .. సిబ్బందిని కాపాడి.. ఆర్పీల పై ఆరోపణలు .. ?

అదిలాబాద్ లో స్థానిక డి.ఎం. సీ. ఆడే మైండ్ గేమ్ అంత ఇం తా కాదు.. ఏ దిక్కున ఎంత కలెక్షన్ ఉంటుంది బేరీజు వేసు కొని మరీ సపోర్ట్ చేస్తారు.. ప్ర స్తుతం ఆయన కొచ్చే ప్రతి రూ పాయి సిబ్బంది నుండే కాబట్టి సీ.ఓ లను కాపాడి అర్పిలపై ఆరోపణలు చేస్తారు.. ఇక ఆ ర్పీలు ఉద్యోగం పోతుందన్న భయంతో ఎంతో కొంత ముట్ట చెప్పుకుంటారు.. ఇలా ఆయన వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది.. ఇద్దరుతప్పు చేసినా ఇద్దరు కలెక్షన్ చేసి త న కేమీ తెలియ దన్నట్టు న టిస్తారనే ఆరోపణలు ఉన్నా యి..

## మానవ అక్రమ రవాణాను నిరోధించడంలో

# సెర్ప్ ఉద్యోగులు కంకణ బద్దులు కావాలి

**మహిళా సంఘాలకు అవగాహన కల్పించి ఉద్యమం తీసు కురావాలి**

**రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్యదేవ రాజన్**

**ప్రజ్వల ఫౌండర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత సునితా కృష్ణన్**

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 16,( ప్రజా జ్యోతి )*




భారతదేశంలోని పలు రాష్ట్రా లలో జరుగుతున్న మానవ అక్రమరవాణాను నివారించ డానికి సెర్ప్ ఉద్యోగులు సైని కుల వలే పని చేసి మహిళా సంఘాలకు అవగా హన క ల్పించి ఉద్యమం తీసు కురా వాలని తెలంగా ణ రాష్ట్ర పేద రిక నిర్మూలన సంస్థ ముఖ్య కా ర్యనిర్వాహణాధికారి దివ్యా దేవరాజన్, ప్రజ్వల సంస్థ ఫౌం డర్, పద్మ శ్రీ అవార్డు గ్రహీత సునితా కృష్ణన్ లు పిలుపు ని చ్చారు. బాలికలను అక్రమ ర వాణా చేస్తున్న మూఠలను అదుపు చేయడం కోసం సెర్ప్ ఉద్యోగులు ప్రజలు మహిళా సంఘాలతో ఎన్జీవోల భాగ్య స్వామ్యంతో సమూలంగా ని వారించడానికి కృషి చేయాలని అన్నారు. సేర్ప్ ఉద్యోగులు, వి ఓఏ, సిసి,ఏపీఎం, డిపిఎం, ఏ పీడీ లతో సహా ఉద్యోగులు సైనికుల్లాగా పనిచేసి స్వయం సహాయక గ్రామ సంఘాలు, మండల సమాఖ్య, జిల్లా స మాఖ్యలు, మహిళా సంఘా లకు సమావేశాలు ఏర్పాటు చేసి మానవ అక్రమ రవాణా పై ఉద్యమం ప్రకటించి, జరుగు తున్న మానవ అక్రమ రవాణా నివారణకు పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఒక సైని కులా సర్ప్ ఉద్యోగులు మహి ళా సంఘా లలో ఉద్యమం తీసు కురావాలని అన్నారు. తె లంగాణ రాష్ట్ర పేదరిక నిర్మూ లన సంస్థ ముఖ్య కార్యనిర్వా హణాధికారి దివ్య దేవరాజన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రజ్వల సంస్థ ఫౌండర్ సునీత కృష్ణన్ ప్రజ్వల స్వచ్ఛంద సమస్త తె లంగాణ, గ్రామీణ పేదరిక ని ర్మూలన సంస్థ ఆధ్వర్యంలో శుక్ర శని ఈ రెండు రోజుల్లో హైదరాబాదులోని డాక్టర్ ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి రాష్ట్ర స్థాయి రెండు రోజులు నిర్వ హించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఈఓ దివ్య దేవరాజన్, ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ సునీత రామ కృష్ణన్ లు మొదట జ్యో తి ప్రజ్వలన చేసి కార్యక్ర మా న్ని ప్రారంభించారు. రాష్ట్ర సీ ఈ ఓ దివ్య దేవరాజన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మాన వ అక్రమ రవాణా అనేది భార తదేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమాయక పేదలు, నిరుపేదలైన అమ్మాయిల జీవితాలు రోడ్డున పడుతున్నాయని అ న్నారు. కుటుంబాల నుంచి పే దలు, నిరుపేదలు, అమాయక గిరిజనులు ఆర్థికంగా సామాజి కంగా నిరక్ష రాస్యత పరంగా వెనుకబడిన మహిళలు, మానవ అక్రమ రవాణాకు బలవు తున్నారని ఆవేదన వ్యక్తం చే శారు. పేద, నిరుపేద, మధ్య త రగతికి సంబంధించిన అమ్మా యిలు,మహిళలు ఎక్కువగా ఈ అక్రమ రవాణాకు గురి అవుతున్నారని, సమాజంలో ప్రజలతో సన్నిహితంగా ఉండే సెర్ప్ మహిళా సంఘ సభ్యులు వారి ఆర్థిక సామాజిక స్థితి గ తులను గమనించి వారికి అవగాహన కల్పించాలని కోరారు.

మహిళల అక్రమ రవాణా చే యడం ఇది ఒక పెద్ద క్రిమినల్ నేరమని, అక్రమ రవాణా వల్ల ఎందరో మంది మహిళలు బా లబాలికల జీవితాలను మంట లలో ఆహుతి అవుతున్నాయని అన్నారు. సెర్ప్ ఉద్యోగులు, మహిళా సంఘాల సహకారం తో గ్రామ పెద్దల సహకారంతో మహిళలకు, బాల బాలికలకు మనుషుల అక్రమ రవాణా పై అవగాహన కల్పించాలని సేర్ప్ ఉద్యోగులని కోరారు. నేను మ హిళా సంఘాలలో రాష్ట్ర మొత్తంలో 47 లక్షల మహిళలు ఉన్నారని, గత 25 సంవత్స రాల క్రితం బ్యాంక్ కు వెళ్లితే బ్యాంకు వారు గానీ అధికారి గాని పట్టించుకునేవారు కాద ని, కానీ మహిళలు స్వచ్ఛందంగా బ్యాంక్ కు వెళ్లి లక్ష్యానికి రెండు లక్షల వరకు రుణాలు పొంది ఉపాధి వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు. మహి ళా సంఘాలకు సామాజికంగా ఆర్థికంగా నిలదొక్కడానికి వారి కి కావలసిన వంటి నైపుణ్యా న్ని అందించవలసిన బాధ్యత సేర్ప్ ఉద్యోగులపై ఉందని అన్నారు. సంఘంలో ఉన్న మ హిళలు ఎవరైనా అన్యాయానికి గురి అయితే వెంటనే ఆ మెకు న్యాయం జరిగేలా మహి ళా సంఘాలతో కలిసి బాధితు రాలకు న్యాయం కోసం పోరా డాలని ఆమెకు పునరావాసం కోసం ఆర్థిక సాయం అందించ వలసిన గురుతర బాధ్యత సేర్ఫ్ ఉద్యోగులు మహిళలదే నని అన్నారు. ముందు జాగ్రత్త గా మహిళలకు మారుమూల గిరిజన ప్రాంతాలలో మహిళా సంఘాలతో సమావేశాలు ఏ ర్పాటు చేసి సైబర్ క్రైమ్, మానవ అక్రమ రవాణాపై వారికి అవగాహన అమాయక మహి ళలు ఈ అక్రమ రవాణాకు గు రి కాకుండా ముందు జాగ్రత్తగా వారికి ఆర్థికంగా నిలదీక్కుకో వడానికి బ్యాంకు స్త్రీనిది ప్రభు త్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని, అప్పుడే వారికి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ కూలీలు, నిరుపేద మ హిళలు, అక్రమ రవాణాను ని రోధించడానికి కృషి చేసిన వార వుతామని అన్నారు. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తూ పిల్లల ఫోన్ ఉప యోగించడం ద్వారా వచ్చే న ష్టాలను. ఏ విధంగా ఉంటాయి అనే విషయాల పైన అవగా హన కల్పించారు. చిన్న పిల్ల లు, మహిళలు, టీనేజ్ బాల బాలికలు, ఫోను ఉపయోగిం చడం వల్ల కలిగే అనార్థాలు నష్టాలను గురించి వివరంగా తెలియజేశారు..ఈ మనుషుల అక్రమ రవాణాకు ముఖ్యంగా ఆర్థిక పరిస్థితులు, పేదరికం నిరుద్యోగం ఉపాధి అవకాశా లు లేకపోవడం వల్లనే మన చుట్టూ ఉన్న ప్రాంతాలను సం ఘ విద్రోహులు అమాయక మ హిళలను ట్రాఫిక్ కిస్ లక్ష్యం చేసి మాయమాటలతో ఉద్యోగాలు ఇప్పిస్తామని, ఉద్యోగం చేస్తే ఎక్కువ జీతాలు మంచి లైఫ్ ఉంటుందని తదితర మా యమాటలతో నమ్మించి పట్ట ణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలకు విక్రయిస్తున్నారని, ఈ మానవ అక్రమ రవాణా పై గ్రామ స్థాయి నుండి జిల్లా స్థా యి వరకు అందరికీ అవగాహ న కలిగి ఉండాలని, ఈ అంశా ల పైన ఉద్యోగులు మహిళా సంఘాలకు సమావేశాలు ఏర్పాటు చేసి మహిళలలో ఉద్య మం తీసుకురావాలని అన్నా రు. గ్రామ స్థాయి నుంచి ఊది ఉద్యమాన్ని తీసుకువస్తే రాబో యే రోజులలో మానవ అక్రమ నివారణకు అడ్డుకట్ట వేసి పూర్తిగా నివారించడానికి అవకా శం ఉందని అన్నారు. సునీత కృష్ణన్ పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రజ్వల సంస్థ వ్యవస్థాపకురా లు మాట్లాడుతూ రవాణా ఆదిలోని అడ్డుకుంటే మన ఆడపిల్లలు రక్షించుకోవచ్చు. ప్ర తిరోజు ఎంతోమంది మహి ళ లు దీని బారిన పడుతున్నా ర ని,ముఖ్యంగా యువత్ పిల్లలు బాలబాలికలేవు ప్రేమకు, డబ్బుకు, ఉద్యోగాలకు, ఆకర్షణ అయి పట్టణాలకు వచ్చి వెబి చార గృహలకు అమ్మ బడు తున్నారని అన్నారు. ఈ మా నవ అక్రమ రవాణా పై సెర్ప్ ఉద్యోగులు తనతో సమావేశం కావడం మర్చిపోలేని రోజు అ ని ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై సైనికుల్లాగా ఈ మానవ ఆక్రమ రవాణకు కోసం మహిళలకు అవగాహన కల్పించి వారిలో ఒక ఉద్యమం లాగా తీసు కురా వాలని కోరారు. 2006లో ఏర్పాటు చేసిన ప్రజ్వల స్వచ్ఛం ద సంస్థ ద్వారా ఇప్పటివరకు 30 వేల మంది అమ్మాయిలను మహిళలను కాపాడి విముక్తు లను చేసిన గొప్ప మాతృ మూ ర్తి సునీత రామ కృష్ణన్ అని అన్నారు. ఇందులో చిన్న పిల్ల లు యువతులు, ఎక్కువ సం ఖ్యలో ఉన్నారని,సైబర్ టాపిక్ ద్వారా అక్రమ రవాణా చాలా పెరిగిపోయిందని,ముఖ్యంగా విద్యార్థులు అవసరమైన ఆప్స్ ద్వారా ఫోటోస్ వీడియో పంప డం ద్వారా, సెక్స్ టాపిక్ కి గురి అవుతున్నారని అన్నారు. ఈ మానవ అక్రమ రమణా అనేది చాలా పెద్ద నేరమని, ఈ నేరా లకు పాల్పడే వ్యక్తికి కఠిన మైనటువంటి శిక్షణ విధించడానికి చట్టాలు ఉన్నాయని ఉన్నారు. ఈ రెండు రోజుల శిక్షణ కార్య క్రమంలో మానవ అక్రమ రవా ణా వ్యాపారం ఎలా జరుగు తుంది. బాధితురాలు పైన ఉం డే ప్రభావాలు, సైబర్ ఆధారిత అక్రమ రవాణా చట్టాలు బిఎన్ఎస్, ఐటిపిఏ, పిఎస్ సఖీ, భరోసా చైల్డ్ లైన్ పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1098. 100. 181. 1930 ల గురించి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్య క్ర మంలో సేర్ఫ్ డైరెక్టర్ హెచ్ది సు నీత ప్రాజెక్ట్ మేనేజర్ సరిత బ ల రామకృష్ణ, సురేష్, అరుంధ తి, సురేఖ రెడ్డి, ప్రజ్వల, జూని యర్ డైరెక్టర్ అహమ్మద్ అలీ, ప్రాజెక్టు మేనేజర్ బలరామ కృ ష్ణ, సురేష్ కుమార్, అంబర్ సింగ్, మిథిలా రాజ్, స్రవంతి, ఆదిలాబాద్, మంచిర్యాల్, ఆసిఫాబాద్ కొమరం భీమ్, నిర్మల్, పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి జిల్లాల నుండి శిక్షణ కార్యక్రమానికి వచ్చిన డిపిఎంలో, ఏపీఎంలో వివోఏలు తదితరులు పాల్గొ న్నా రు.



## నేడు కేసీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

*బోథ్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి )*



బి ఆర్ ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా నేరడిగొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసం వద్ద సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించ నున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో బిఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ శ్రేణులు మాట్లాడుతూ ఈ రక్త దాన శిబిరంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. అలాగే అన్ని దానాల కెల్లా రక్తదానం చాలా గొప్పదని తెలిపారు. రండి తరలి రండి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ



*బోథ్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి )*

సోనాల మండలంలోని సాకేర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మీరాబాయి ఇటీవల మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ఆదివారం సాకేర గ్రామంలోని మృతురాలి కుటుంబ సభ్యులను పలకరించి పరామర్శించారు. ఈ క్రమంలో మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే ధైర్యంగా ఉండాలని భరోసనిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరే రవీందర్, మాజీ ఎంపీటీసీ మిట్కరి రాజేశ్వర్, బిజెపి సీనియర్ నాయకులు జాదవ్ గోపాల్ , జాదవ్ రామారావు, బాశెట్టి రమేష్, కసిరి చిన్న పోతన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు, ఉపాధ్యాయ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**





*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 16, (ప్రజా జ్యోతి )*

పట్టభద్రుల ఉపాధ్యాయుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్ కోరారు. ఆదివారం ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ నిజామా బాద్ జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల ప్రచారంలో పాల్గొన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ అభ్యర్థి కోమరయ్య లను భారీ మెజారిటీతో గెలిపించాల ని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో నగేష్ తో పాటు రా జ్యసభ పార్లమెంట్ సభ్యులు లక్ష్మణ్, నిజామాబాద్ ఎం పీ డి.అరవింద్, నిజామాబాద్ శా సనసభ్యులు దంపలు గుప్తా తో పాటు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు ఓటర్లు తదితరులు పాల్గొన్నా రు.